# కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డాం



జ్యోతినగర్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

- స్వరాష్ట్రంలో జవాబుదారీగా పనులు
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

జ్యోతినగర్, నవంబర్ 5: కాంగ్రెస్ పాలనలో పడిన అరిగోస పడ్డామని, మళ్లీ గ్యారెంటీలతో మోసగించేందుకు వస్తున్న వారి మాటలు నమ్మవద్దని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. స్వరాష్ట్రంలో జవాబుదారిగా పనులు చేపడుతున్న బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని కోరారు. ఎన్టీపీసీలోని ఆర్ ఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించి 14వ డివిజన్ బీఆర్ఎస్ సమావేశానికి ఎమ్మెల్యే చందర్ హాజరయ్యారు. డివిజన్ నుంచి బీజేపీకి చెందిన మదన్‌రావు, నేరెళ్ల ఆశ, బొడ్డుపల్లి నారాయణ, నాగరాజు, అంబేద్కర్ సంఘానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. దాదాపు 200మందికి ఎమ్మెల్యే చందర్ బీఆర్ ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సమైక్య పాలనలో రైతుల ఆత్మహత్యలు, ఆకలి కేకలు చూశామన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో నీళ్లు, నిధులు, నియామకాలు, రైతులకు ఉచిత విద్యుత్, రైతుబీమా, రైతుబంధు, రుణమాఫీతో రైతుల కళ్లల్లో సంతోషం కనిపిస్తున్నదన్నారు . అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నది సీఎం కేసీఆరేనని కొనియాడారు. బీఆర్ఎస్ పథకాలను చూసి నాయకులు, ప్రజలు బీఆర్ఎస్‌లోకి వస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజాయోగ్యంగా ఉందన్నారు. కారుగుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని కోరారు. మీ ఆశీర్వాదంతో రామగుండం అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేశానని, మరోసారి దీవిస్తే ఉంటే రామగుండంను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ రామగుండం ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్ రావు, రామగుండం మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, బీఆర్ఎస్ నాయకులు కౌశికహరి ఉన్నారు.

**ఆటో డ్రైవర్లకు అండగా ఉన్నా..**

గోదావరిఖని, నవంబర్ 5: రామగుండం నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లకు ఏ కష్టం వచ్చినా వారికి సహాయ సహకారాలు అందించి, కంటికి రెప్పలాగా కాపాడుకున్నానని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. స్థానిక మార్కండేయ కాలనీలోని గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లకు పోలీస శాఖ నుంచి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాము చూసుకున్నామని గుర్తు చేశారు. ఆటో డ్రైవర్ల కష్టాలు తెలిసిన వాడిగా వారికి ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయ సహకారాలు తనవంతుగా అందించానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ఆటోడ్రైవర్లకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, నాయకులు గోపు ఐలయ్య, తానిపర్తి గోపాల్ రావు, నీరటి శ్రీనివాస్, సత్యప్రసాద్ తదితరులున్నారు.

**బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు**

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు జరిగాయి. గోదావరిఖని ప్రధానచౌస్తాలోని బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పార్టీ సమావేశంలో నాయకులు రహీం, అజర్, వెంకటేశ్, బాలు ఆధ్వర్యంలో ప్రజలు, యువత పెద్ద ఎత్తున దాదాపు 500మంది వరకు చేరారు. వీరికి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కో ఆప్షన్ సభ్యుడు చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు చెలకలపల్లి శ్రీనివాస్, మాదాసు రామమూర్తి, మంద రమేశ్‌గౌడ్, నూతి తిరుపతి, దాసరి ఎల్లయ్య ఉన్నారు.



గోదావరిఖని : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్



ఉత్తమ అవార్డులు అందుకుంటున్న లయన్స్ క్లబ్ రామగుండం, మగువ ప్రతినిధులు

# రామగుండం లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

- ఉత్తమ సేవలకు దక్కిన అరుదైన గౌరవం
- లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గ్యాట్ సెమినార్‌లో ప్రదానం

కోల్‌సిటీ, నవంబర్ 5: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం, లయన్స్ క్లబ్ ఆఫ్ మగువకు అరుదైన గౌరవం దక్కింది. 2023-24 సంవత్సరానికి గాను గడిచిన నాలుగు నెలల్లో అందిస్తున్న సేవలకు గుర్తింపు లభించింది. ఈమేరకు ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గ్లోబల్ యాక్షన్ టీం సెమినార్‌లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి లయన్స్ క్లబ్ చాప్టర్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సంవత్సరం రాష్ట్రంలోని లయన్స్ క్లబ్‌లు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ ఉత్తమ పురస్కారాలను ఇంటర్నేషనల్ ప్రతినిధులు అందజేశారు. ఇందులో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం, మగువ క్లబ్‌ల ప్రతినిధుల సేవలకు గోల్డెన్ అవార్డులు లభించాయి. ఉత్తమ సేవలకు గాను బెస్ట్ సర్వీస్ అవార్డు, లీడర్ షిప్ అవార్డు, బెస్ట్ ఉమెన్ చాంపియన్ షిప్, బెస్ట్ మెంబర్ షిప్ అవార్డులను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు, పీఐడీ లయన్ సునీల్, 320 జీ డిస్టిక్ గవర్నర్ హెచ్‌రాజిరెడ్డి , మాజీ డిస్ట్రిక్ గవర్నర్ భట్టాచార్జి క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, మగువ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీవాణి, సెక్రటరీ జీ సునీత, ట్రెజరరీ శశికళకు అందజేశారు. అలాగే క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మికి బెస్ట్ ప్రెసిడెన్షియల్ అవార్డును క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ అందజేసి అభినందించారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధుల నుంచి ఈ పురస్కారాలు అందుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. కాగా, క్లబ్‌కు అరుదైన అవార్డులు రావడం పట్ల స్థానిక క్లబ్ బాధ్యులతోపాటు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# ఇంద్రజాల ప్రదర్శనలో మెరిసిన మేజిక్ హరి



మొదటి బహుమతి అందుకుంటున్న మేజిక్ హరి

కోల్‌సిటీ, నవంబర్ 5: ఇంద్రజాల ప్రదర్శన కోల్‌బెల్టు మాంత్రికుడు, సింగరేణి కార్మికుడు, కళాకారుడు మేజిక్ హరి అద్భుత ప్రదర్శనతో మెరిపించాడు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏపీ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 39వ ఇంద్రజాల మహోత్సవం అమరావతి మేజిక్ ఫెస్టివల్‌లో గోదావరిఖనికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ హరి పాల్గొన్నారు. వన్ మినిట్ మేజిక్ కాంపిటేషన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపాడు. నిర్వాహకులు, అతిథులు ఆయనకు బహుమతితోపాటు ఇంద్రజాల రంగంలో సేవలందిస్తున్నందుకు జాదూరత్న అవార్డుతో సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జేవీఆర్, ప్రధాన కార్యదర్శి డాక్టర ఆర్ఎల్ ప్రసాద్, రెండు రాష్ట్రాల సీనియర్ ఇంద్రజాలికులు బోస్, ఎస్ మనోహర్, అలీ, ప్రదీప్, రంగ్రేజ్, ఎన్ఆర్ కరెంట్, శ్రీనివాస రెడ్డి, మల్లేశం, విజయ్ కుమార్‌తోపాటు దాదాపు 200 మంది మెజీషియన్లు పాల్గొన్నారు. హరిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మేజిక్ రాజా, ప్రధాన కార్యదర్శి యతిరాజ్ కాస, నరేన్, దశరథం, బండి శంకర్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, స్మైల్ ప్లీజ్, లాఫింగ్ క్లబ్, గోదావరి కళా సంఘాల సమాఖ్య ప్రతినిధులు తానిపర్తి విజయలక్ష్మీ గోపాల్ రావు, వంగ శ్రీనివాస్, దయానంద్ గాంధీ, అమరేందర్, ఉపేందర్, దామెర శంకర్, కనకం రమణయ్య, చంద్రపాల్, గుర్రం శ్రీనివాస్, సతీష్‌లు హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి చేశాడు.. గెలిపించుకుందాం



13వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రాకం లత

కోల్‌సిటీ, నవంబర్ 5: రామగుండం నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎంతగానో అభివృద్ధి చేస్తున్నాడని, ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని 13వ డివిజన్ కార్పొరేటర్ రాకం లత దామోదర్ అన్నారు. డివిజన్ ఎన్నికల ప్రచార ఇన్‌చార్జి నీరటి శ్రీనివాస్‌తో కలిసి ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. గడప గడపకూ వెళ్లి బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. రామగుండంను అభివృద్ధి చేసుకునేందుకు అనువైన వనరులు ఉన్నప్పటికీ గత పాలకులు పట్టించుకోలేదని, చందర్ ఎమ్మెల్యేగా గెలిచాక ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. రామగుండం దత్తత ప్రకటన చేసిన మంత్రికి కృతజ్ఞతగా ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించుకొని కేటీఆర్‌కు బహుమతిగా ఇద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## గట్టెపల్లిలో దొంగతనం

సుల్తానాబాద్‌రూరల్,నవంబర్ 5: మండలంలోని గట్టెపల్లి గ్రామంలో దొంగతనం జరిగింది. ఈ సంఘటనలో బంగారం కమ్మలు, నగదు రూ. 15వేలు చోరీ అయినట్లు ఎస్ఐ విజేందర్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గట్టెపల్లి గ్రామానికి చెందిన మానుపాటి సమ్మయ్య-లక్ష్మి దంపతులు అక్టోబర్ 29న గోదావరిఖనిలోని బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి ఆదివారం ఇంటికి వచ్చి చూడగా తాళం పగిలి ఉంది. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని లాకర్‌ను పగుల గొట్టి అందులోని ఉన్న అర తులాలం బంగారం కమ్మలు, నగదు రూ. 15 వేలు జరిగినట్లు గుర్తించారు. బాధితుల సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించారు. వేలుముద్ర నమూనాలు తీసుకున్నారు.విచారణ జరిపి నిందితులను పట్టుకుంటాని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

జ్యోతినగర్, నవంబర్ 5: ఎన్టీపీసీ ఆటోనగర్‌కు చెందిన అనే రిక్షా కార్మికుడు గద్దల రమేశ్ ఇటీవల మృతిచెందాడు. శ్రీ సీతారామ సేవా సమితి గ్రూప్ సభ్యులు బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, నగదు ఆఆదివారం అందజేశారు. సేవా సమితి గ్రూప్ సభ్యులు కార్తీక్, గోలివాడ చంద్రకళ, మందల రామారాదేవి, జిల్లా శ్రీదేవి, మేడి సుభద్ర, మేడగోని స్వప్న, దొమ్మేటి శేఖర్ ఉన్నారు.

## మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఎన్నికలు

పెద్దపల్లి రూరల్, నవంబర్ 5: సబ్బితం గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెర్కపోచాలు, ప్రధాన కార్యదర్శిగా మెక్కొండ రవి, ఉపాధ్యక్షులుగా గుమ్మడి రాజేంద్ర ప్రసాద్, కందుల అంజయ్య, సంయుక్త కార్యదర్శిగా పెర్క సతీష్, కోశాధికారిగా గుంబొత్తుల మహేందర్, గౌరవసలహాదారులుగా భాస్కరి రాజేశం, అధికార ప్రతినిధిగా కొప్పుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా పెర్క రాకేష్, కస్తూరి సంతోష్, దొడ్ల సంజీవ్, పెర్క రాకేష్, గంధం రాములు ఎన్నికయ్యారు. మాజీ సర్పంచ్‌లు చంద శంకర్, గంకిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.